Registered No. HSE/49. [Price : Rs.1.00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 48] AMARAVATI, FRIDAY, 13th DECEMBER, 2019.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 13th December, 2019.

## L. A. BILL No. 48 of 2019.

**A BILL TO AMEND THE ANDHRA PRADESH TOURISM, CULTURE AND HERITAGE BOARD ACT. 2017.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth year of the Republic of India as follows:-

Short tiltle and commencement.

1. (1) This Act may be called The Andhra Pradesh Tourism, Culture and Heritage Board (Amendment) Act, 2019.

(2) It shall come into force on such date as the State Government may, by notification, appoint.

Amendment of section 6.

Act No. 4 of 2017.

2. In the Andhra Pradesh Tourism, Culture and Heritage Board Act, 2017, in section 6, for sub-section (3), the following sub-section shall be substituted, namely,-

> "An Authority or Commission shall have a maximum of six members, including a chairperson, two official members, not more than two experts in the related field, and a Chief Executive Officer who shall act as the Member-Secretary. The Chairperson maybe nominated by the Government or Board. Whenever a chairperson is not nominated by Government or Board, the Director-General shall act as the Chairperson of the Authority or Commission, constituted for dealing with matters at (a), (b) and (c) in sub section (2) under this section.".

J. 400/19

## STATEMENT OF OBJECTS AND REASONS

According to Sub Section (3) of Section 6 of the Andhra Pradesh Tourism, Culture and Heritage Board Act, 2017, the Director General or Chief Executive Officer, as specified shall act as the Chairman of Authority or Commission constituted for dealing with matters at (a), (b) and (c), in Sub Section (2) under this Section.

2. Now the Government have decided to create a post of non official Chairperson to the Andhra Pradesh State Creativity and Culture Commission.

3. To achieve the above objectives, it has been decided to amend the Andhra Pradesh Tourism, Culture and Heritage Board Act 2017 suitably.

4. This bill seeks to give effect to the above decision.

**MUTTAMSETTI SRINIVASA RAO,**
Minister for Tourism, Culture and
Youth Advancement.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1(2) and 2 of the Bill authorize the Government to issue notification to carry out the purposes of the Act.

The above provision of the Bill regarding Delegated Legislation is thus of a normal type and mainly intended to cover matters of procedure.

MUTTAMSETTI SRINIVASA RAO,
Minister for Tourism, Culture and
Youth Advancement.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Andhra Pradesh Tourism, Culture and Heritage Board (Amendment) Bill, 2019, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**MUTTAMSETTI SRINIVASA RAO,**
Minister for Tourism, Culture and
Youth Advancement.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/c.)

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, డిసెంబర్ 13వ తేదీన ప్రవేశపెట్టబడినది.

### 2019లోని 48వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సంస్కృతి మరియు వారసత్వపు బోర్డు చట్టము, 2017ను సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సంస్కృతి మరియు వారసత్వపు బోర్డు (సవరణ) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, రాష్ట్ర ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

6వ పరిచ్ఛేదమునకు సవరణ. 2017లోని 4వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సంస్కృతి మరియు వారసత్వపు బోర్డు చట్టము, 2017లోని 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3)కుబదులుగా ఈ క్రింది ఉప-పరిచ్ఛేదమును ఉంచవలెను, అదేదనగా,-

"సంబంధిత రంగంలో ఇద్దరు నిపుణులకు మించకుండా ఒక ఛైర్‌పర్సన్, ఇద్దరు అధికారిక సభ్యులతో సహా ప్రాధికార సంస్థ లేదా కమీషనుకు గరిష్టముగా ఆరుగురు సభ్యులు ఉండవలెను మరియు ముఖ్య కార్యనిర్వాహక అధికారి సభ్య కార్యదర్శిగా వ్యవహరించవలెను. ఛైర్‌పర్సన్‌ను, ప్రభుత్వము లేదా బోర్డు నామనిర్దేశము చేయవలెను. ఛైర్‌పర్సన్‌ను ప్రభుత్వము లేదా బోర్డు నామనిర్దేశము చేయనపుడు, డైరెక్టరు జనరలు నిర్ధిష్టపరచినట్లు ఈ పరిచ్ఛేదము క్రింది ఉప-పరిచ్ఛేదము (2) లోని (ఎ), (బి) మరియు (సి) విషయములను నిర్వర్తించుటకై ఏర్పాటు చేయబడిన ప్రాధికార సంస్థ లేదా కమీషను యొక్క ఛైర్‌పర్సన్‌గా వ్యవహరించవలెను.".

-

**ఉద్దేశాలు-కారణాలు**

1. ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సంస్కృతి మరియు వారసత్వపు బోర్డు చట్టము, 2017లోని 6వ పరిచ్ఛేదములోని ఉపపరిచ్ఛేదము (3) ప్రకారము, ఈ పరిచ్ఛేదము క్రింది ఉపపరిచ్ఛేదము (2)లోని (ఎ), (బి) మరియు (సి)లో నిర్దిష్టపరచిన విధంగా ఈ అంశానికి సంబంధించి ఏర్పాటు చేసిన ప్రాధికార సంస్థ లేదా కమీషన్‌కు డైరక్టర్ జనరల్ లేదా ముఖ్య కార్యనిర్వాహక అధికారి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.

2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక మరియు సంస్కృతి కమీషన్‌కు ఒక అనధికార ఛైర్‌పర్సన్ పదవిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఇప్పుడు నిర్ణయించింది.

3. పై లక్ష్యాలను సాధించడానికి, ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సంస్కృతి మరియు వారసత్వపు బోర్డు చట్టము, 2017ను తగు విధంగా సవరించాలని నిర్ణయించడమయింది.

4. ఈ బిల్లు పై నిర్ణయాన్ని అమలుచేయాలని ఉద్దేశిస్తున్నది.

**ముత్తంశెట్టి శ్రీనివాసరావు**
యువజనాభివృద్ధి, పర్యాటక మరియు
సాంస్కృతిక శాఖమంత్రి

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1(2) మరియు 2 అందులో నిర్దిష్టపరచిన విషయముల కొరకు అధిసూచన జారీచేయుటకు ఈ చట్టము యొక్క ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నవి.

ప్రదత్త శాసన నిర్మాణమునకు సంబంధించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినవి.

ముత్తంశెట్టి శ్రీనివాసరావు
యువజనాభివృద్ధి, పర్యాటక మరియు
సాంస్కృతిక శాఖమంత్రి

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సంస్కృతి మరియు వారసత్వపు బోర్డు (సవరణ) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**ముత్తంశెట్టి శ్రీనివాసరావు**
యువజనాభివృద్ధి, పర్యాటక మరియు
సాంస్కృతిక శాఖమంత్రి

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌చార్జి).

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.